# ఇది సంగం బండ జగన్నాథరెడ్డి కథ




## దేవుడు

**దొంగ సన్యాసులున్నట్టే దొంగ వైద్యులూ ఉంటారు. దొంగ వ్యక్తులున్నట్టే దొంగ వ్యక్తిత్వమూ ఉంటాయి. ఆ వ్యక్తిత్వం వెనక ఓ అసలు కథ.**

డాక్టర్ ప్రభంజన్. ఆ పేరు వినని వారు ఆంధ్ర దేశంలో లేనే లేరు. అతడు ఎం.డి. చేసి విదేశాలలో సెక్స్ సైకాలజీ ప్రత్యేక కోర్సులో అపార ప్రావీణ్యతను సమకూర్చుకొని వచ్చి గత పదిహేనేళ్ళుగా నగరంలోని కాచిగూడాలో ప్రయివేటు ఆసుపత్రి నడుపుతూ యావదాంధ్ర ప్రజలచేత అప్తుడుగా – ఆరాధ్యుడుగా కొనియాడ బడుతున్నాడు.

ఎన్నో పత్రికలు ఆయన చేత పాఠకులకు ఉచిత సలహా లందింపజేసి తమ సర్క్యులేషన్లు పెంచుకుంటున్నాయి. అతడికంతటి క్రేజ్ పెరగడానికి ప్రబల కారణం అతడు కేవలం దాంపత్య జీవనానికి సంబంధించిన సమస్యలు తీర్చడమే కావచ్చు. అతడు కీర్తితో బాటు డబ్బును కూడా దండిగానే వెనకేసుకున్నాడు.

నగరంలోని నకిలీ సెక్స్ స్పెషలిస్టులకు అతడంటే ఎంతో కోపం కానీ అందుకు కారణం అతడు సెక్స్ భయాందోళనల గూర్చి పత్రికల్లో సరళమైన భాషలో అరటి పండు వలచి అరచేత పెట్టినట్లు వివరిస్తుంటాడు. అందువల్ల యువత అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని దోచుకొనే వారికి అతడంటే హడల్. ఎనలేని జలస్.

అతడి సమతా క్లినిక్ నూనూగు మీసాల యువకుల నుండి సెక్స్ పటుత్వం సన్నగిల్లిన వయోవృద్ధుల వరకూ వస్తుంటారు. అరమరికలు లేకుండా నిస్సంకోచంగా తమ తమ సెక్స్ లోపాలను డాక్టర్‌తో చెప్పుకునే జంటలతో అతని ఆసుపత్రి సదా కలకలలాడుతుంటుంది.

ప్రభంజన చికిత్సకన్నా మానసికంగానే అధికంగా ఉంటుంది. ఎందుకంటే శృంగార

...నేది మనసులో ఉద్భవిస్తుంది. కాబట్టి శారీరకంగా దానికంత ప్రాధాన్యత లేదని అతడి థియరీ. అతడి చెంతకేతెంచి అతని మాటలు, సలహాలు విని స్వాంతన చేకూరినవారు వందలు. వేలైతే అతడు రచనల ద్వారా ప్రభావితం చెందేవారు. లక్షోపలక్షలు.

ఏబదేళ్ళు పైబడ్డా సదా చెరగని చిరునగవుతో పసిపాపలా ప్రసన్నంగా అగుపిస్తుంటది మోము అందుకే అతడి మిత్రులు, అభిమానులూ అతడిది బేబీ ఫేస్ అంటుంటారు. తన విశాలమైన ఏ.సి.గదిలో అతడు కూచొని ఉంటే అతడి వద్దకు వచ్చేవారికి అతడు హితుడిలా, వైద్యుడిలా, దేవుడిలా అగుపిస్తుంటాడట.

ఎప్పటిలా ఏడు గంటలకల్లా ఎర్రటి మారుతిలో రివ్వున వచ్చి కారును షెడ్లో పార్కు చేస్తు కుర్రవాడిలా తాళం చెవి తిప్పుతూ మెట్లు గెంతుతూ వస్తున్న వాడల్లా అల్లంత దూరం నుంచే తన కోసం ఎదురు చూస్తున్న యువ జంటను చూసి చిరునవ్వు చిందిస్తూ 'బాగున్నారా' అంటూ ఆప్యాయంగా పలకరించాడు డాక్టర్ ప్రభంజన్.

ఆ యువతీ యువకులు లేచి భక్తితో కైమోడ్చి 'మీ దయవల్ల మేము క్షేమంగానే ఉన్నాం సార్' బృంద గానంలా ఒకేసారి పలికారు యుగళంతో.

'రండి లోపలికి' కర్టెను తొలగించుకొంటూ తన గదిలో అడుగుపెట్టాడు ప్రభంజన్.

ఆయన జంట! డాక్టరు గదిలోకి వెళ్ళగానే చేతులు కట్టుకు నుంచున్న ఆ ఇద్దరు మళ్ళీ స్టూలుపై కూర్చుండిపోయారు. వచ్చిన వారిని వరుస క్రమంలో పంపడం అతని విధి.

ప్రభంజన్ కూర్చోండన్నట్లు ఎదురుగా ఉన్న సీట్లకేసి చేయి చూపగానే ఇద్దరూ కూర్చున్నారు.

వారి కెదురుగా ఉన్న డాక్టర్ 'చెప్పండి ప్రాబ్లమ్స్ ఏమి' లేవుగా ప్రశ్నించాడు.

'నో ప్రాబ్లమ్ సర్! మీరేమా దైవం. పెళ్ళయి పది నెలలైనా దాంపత్య సుఖానికి నోచుకోని మాకు మీ థెరపీ వల్ల ప్రతి రాత్రి తొలి రాత్రిగానే హాయిగా గడిచిపోతుంది..." జవాబిచ్చాడు యువకుడు.

ఆ యువతి కూడా అన్నట్టుగా భర్తతోపాటు వచ్చి తమస్యలను అరమరికలు లేకుండా చర్చించుకొన్నందుకు డాక్టర్ మూడో వ్యక్తి అనే భావన లేకుండా అదురు బెదురు లేక కూచుంది.

'నేను దైవాన్ని కాదు. దైవాంశ సంభూతుణ్ణి అసలే కాదు. నేను - వైద్య విద్యను పదుగురి మేలు కోసం సాధన చేస్తున్నానంతే! అందుకే మన దేశంలో కూడా విదేశాలలోలా విద్యతోపాటు సెక్స్‌ను కూడా పాఠ్యాంశంగా బోధిస్తే సెక్స్‌పట్ల ప్రజలకు అంధ విశ్వాసాలు సమూలంగా తొలగిపోతాయని నా అభిప్రాయం."

'మీరొప్పుకోక పోయినా గాఢాంధకారంలో మునిగిన మా జీవితాలకు వెలుగు రేఖను ప్రసాదించిన మీరే మా దైవం' అంది యువతి ఆనందాతిరేకం పుట్టిపడగా

యువకుడు జేబులో నుండి 20 వంద రూపాయల రూపాయల కాగితాలను తీసి టేబిల్ పై వుంచి 'మా చిరు కానుకను స్వీకరించండి సార్' అన్నాడు కృతజ్ఞతా భావం నిండిన నేత్రాలతో --

తన దగ్గరకు వచ్చే పేషంట్లకు సమస్య పూర్తి అయిన తర్వాతే ఫీజు తీసుకోవడం ఆ డాక్టరు నిబంధన. ఆ నిబంధనను తప్పక అమలు చేస్తుంటాడు. అందుకే అడగక పోయినా వారు ఫీజు అధికంగానే ముట్టజెప్పుతుంటారు. అంతే కాదు. సారహీనమైన తమ [illegible] ఆరాధ్య [illegible] పరమార్థాన్ని ప్రసాదించాడు కాబట్టి ఆ [illegible] వారికి భారమనిపించదు. పైగా వాళ్ళ [illegible] కాస్త కూస్త ఉన్నవారే అతడి చెంతకొస్తుంటారు.

టేబుల్ సొరుగు లాగి ఆ డబ్బు [illegible]





కోకుండానే అందులోకి తోసి మూశాడు డాక్టర్ ప్రభంజన్.

ఆ దంపతులిద్దరూ వెళ్ళొస్తా మన్నట్టు సెలవివ్వమన్నట్టు -- లేచి చేతులు జోడించి నిలుచున్నారు.

"మంచిది వెళ్ళి రండి ఇక మీదట మీకు ప్రతీ రాత్రి తీయని రాత్రిగానే ఉంటుంది లెండి. మీకేమైన సమస్యలెదురైతే ఉత్తరం రాయండి. రిప్లయి రాస్తాను లేదా వీలుంటే అప్పుడప్పుడూ కనిపిస్తుండండి."

కుడి చేతిని పైకెత్తి అభయమిస్తున్న ధోరణిలో ఆశీర్వదిస్తున్న రీతిలో వెలువడిన అతడి మాటలు వారికెంతో సంతృప్తి నిచ్చాయి.

మరోసారి నమస్కరించి వెళ్ళిపోయారా దంపతులు.

వెళ్ళిపోయిన ఆ దంపతుల సమస్య వారికెంతో క్లిష్టమైనది. కానీ, డాక్టరు ప్రభంజనానికెంతో తేలికైనది. వివాహమై దాదాపు సంవత్సరం కావస్తున్నా శోభనం రాత్రి మొదలు వారికి సుఖ సంగమమే జరుగ లేదట. అన్య మనస్కంతో, విపరీత భయాందోళనలతో తల్లడిల్లి ఆ అమ్మాయి కలవడానికి భయపడి సహకరించలేక కడుతీయనైన వారి తొలిరేయి ఆ అమ్మాయి కన్నీటి ధారలతోనే తెల్లారింది. కొంత కాలానికైనా తమ కలయిక మధురంగా ఉంటుందేమోనని ఎదురు చూసినా ఫలితం లేకపోయింది.

అతడు సమీపించగానే ఆమె నిలువెల్లా వణికేది. అదో నరకంగా భావించేది. ఇక వేసారిన ఆ యువకుడు డాక్టర్ ప్రభంజన్ దగ్గరకు. భార్యతో వచ్చాడు. అంతా విని ప్రభంజన్ వారికి పవిత్రమైన సృష్టి కార్యానికి భయాలు, సమస్యలు ప్రక్కన పెట్టి సిద్ధం కావాలని బాధకు ఉపశమనమైన మార్గం చెప్పి పంపాడు. అంతే వారికిపుడు ప్రతీ రాత్రి మధుర రాత్రే. ప్రతి కలయిక సుఖ ప్రదం. మధుర రాత్రి మధురం భర్త సమీపిస్తే ఆమె పూర్వంలా నిలువెల్ల వణికిపోదు. సరిగదా

## టాప్ !కు చేరాలనుకుంటున్న దీప్తి.



దీప్తి నావల్ ప్రకాష్ ఝా నైతే చేసుకుంది కానీ ఇప్పుడు బాధపడుతున్నట్లు కనిపిస్తున్నది. ప్రకాష్ ఝా తనకోసమైనా సినిమాలు తీస్తాడనీ, తనను తారస్థాయికి చేరుస్తాడనీ అనుకుంది దీప్తి.

కానీ అలా ఏమాత్రం జరగలేదు. ఇప్పుడు ప్రకాష్ ఝా పేరు వినబడటం లేదు. దీప్తి పూర్తిగా తెర మరుగై పోయింది. దీప్తి ఆశలన్నీ అడియాసలై పోయాయి.

ఇప్పుడు దీప్తి మరో తగిన భర్త వేటలో ఉంది. తనను తారస్థాయికి తీసుకు వెళ్ళే భర్త కావాలని కోరుకుంటున్నది.

ఈ విషయంలో ఈ మధ్యే ఒకాయన హాస్యోక్తిని వదిలాడు.

దీప్తి టాప్‌కు చేర వచ్చును. బొంబాయిలోని ఓ బిల్డర్‌ను పెళ్ళి చేసుకుంటే ఎత్తయిన భవనమొకటి కట్టించి అందులోని పై అంతస్తును ఈవిడకు కేటాయిస్తే దీప్తి అప్పుడు టాప్‌కు చేరుకుంటుంది! ఇంకా టాప్‌కు చేరాలనుకుంటే పై అంతస్తు కప్పు మీదికెళ్తే సరి!

--- ఎ పినాధ్

అనిర్వచనీయమైన ఆనందం కలిగి గాలిలో తేయాడుతుంటుంది. అందుకే తనను దైవంగా భావించి ప్రస్తుతానికి రెండు వేలు సమరిఘించుకుని వెళ్ళారు.

టేబిల్ పై ఇన్విటేషన్ కారణ్ణ అగుపించగానే అతడి ఆలోచనలకు అడ్డుతెర పడింది. ఆ సాయంకాలం నాలుగు గంటలకు సామూహికంగా రవీంద్ర భారతిలో జరిగే కులాంతర వివాహాలకు ముఖ్య అతిధిగా తను ఆహ్వానింపబడ్డాడు. ఈవినింగ్ తొందరగానే ఆస్పత్రి నుండి వెళ్ళిపోవాలనుకున్నాడు.

లోపలకు మరోజంట రావడంతో వారిని మందస్మిత వదనంతో ఆహ్వానిస్తూ విధినిర్వహణలో లీనమైపోయాడు.

* * *

ఆదర్శ వివాహాలకు వెళ్ళి రాత్రి ఎనిమిది గంటలకు ఇల్లు చేరుకొన్న డాక్టర్ ప్రభంజనం మనసెంతో హాయిగా ఉంది. కార్యక్రమానికి అధ్యక్షత వహించినా సాంఘిక సంక్షేమ మంత్రి కార్యక్రమ నిర్వాహకులైన సంఘ సేవకులు తమ తమ ప్రసంగాలలో తనను విను వీధికెగరేశారు ఎందరో అజ్ఞానం వల్ల, అమాయకత్వం వల్ల తమ దాంపత్య జీవితాలను బాధామయం చేసుకుంటూంటే సైకో థెరపీ ద్వారా వారి జీవితాలలో వెలుగు నింపే డాక్టర్ ప్రభంజన్ ఆశీర్వచనాలతో మీ వివాహాలు నిర్వాహకులు జరుప తలపెట్టాడు. నిజంగా ఈ కొత్త దంపతుల అదృష్టమనే చెప్పాలి. వారి అభినందనలతో మీ వైవాహిక జీవనం అమర సుఖాలతో తేలియాడుతుందని చెప్పడానికి నేనేమీ సాహసం చెయ్యక్కరలేదు అని మంత్రిగారు చెప్పిన మాటలు తనకు పదే పదే జ్ఞప్తికి వస్తున్నాయి.

నౌకరు తెచ్చిన కాఫీని అందుకుంటూ 'అమ్మాయి ఏది ?' ప్రశ్నించాడు.

'ఏమో బాబూ ఉదయం టిఫిన్ చేసి స్నేహితులదగ్గరకెళ్ళొస్తానని చెప్పి వెళ్ళింది. ఇంత దాకా రాలెదు." అంటూ ఇంట్లో కెళ్ళిపోయాడు నౌకర్.



## మరో మౌన పోరాటం

ఆ మధ్య ఒరిస్సాలో ప్రేమించినవాడు తిరస్కరిస్తే ఏడాదిపాటు 'సతి' ఆగ్రహం చేపట్టి, తన పంతం నెగ్గించుకున్న 'సబిత' కథ ఇంకా మనం మరచిపోలేదు! ఆ 'సబిత' కథ ఆధారంగా 'మౌనపోరాటం' చిత్రం కూడా వచ్చిన విషయం పాఠకులకు తెలిసిందే.

అలాంటిదే మరోకథ ఒరిస్సాలోని కటక్‌లో మళ్ళీ పునరావృతమయ్యింది. కటక్‌కు చెందిన ఇరవై రెండేళ్ళ రేణు బాలకు సంతోష్ అనే కుర్రాడికి 1987 జూన్ 5న పెళ్ళయింది. పెళ్ళయిన రేణు బాలకు అత్తింట అడుగుపెట్టే అవకాశం రాలేదు. దానిక్కారణం వరకట్నం పాతికవేల్ని కట్నమిస్తేనేగాని రేణుబాల సంసారం సాగదు. ఆ కట్నమివ్వడానికి రేణు బాలకు తండ్రి లేడు. ఆదుకునే నా అన్నవారు లేరు.

పెళ్ళయ్యాక మళ్ళీ వస్తానని ఇంటికి వెళ్ళిన సంతోష్ మళ్ళీ రాలేదు. అదే కాకుండా అతడు వేరే అమ్మాయిని మళ్ళీ పెళ్ళి చేసుకున్నాడన్న వార్త కు రేణుబాల హృదయం ముక్కలయింది. సంతోష్, అతని కొత్త భార్య ఎక్కడున్నారో తెలియదు. కానీ తెలిసిన సంతోష్ తల్లిదండ్రుల ఇంటి ఎదుట రేణుబాల 'ధర్నా' మొదలెట్టింది. నీకు న్యాయం చేస్తామని పోలీసులు చెప్పినా ఆమె ఆ మాటల్ని పట్టించుకోలేదు. ఆమెను చూడడానికి తండోపతండాలుగా మన జనం... మామూలే.



# జ్యోతి కోసం చావా శివకోటి

## ప్రత్యేకంగా రాస్తున్న సీరియల్ వివరాలు వచ్చే సంచికలో

తల్లి లేని ఏకైక కూతురు మమతను అల్లారు ముద్దుగా పెంచాడు తను. ఆడ మగ స్నేహితుల వెంబడి షికార్లు కొడుతూ అర్ధరాత్రి ఇల్లు చేరినా అమీ అనబోడు. పైగా అది అతడికి కల్చరు. డిగ్రీ ఫైనల్ చదువుతున్న తన కూతురుకు పరిపూర్ణమైన స్వేచ్ఛ నిచ్చాడు.

ఖాళీ కప్పును టీపాయ్ మీద పెడుతున్న ప్రభంజన్ ఎదురుగా కనిపించిన దృశ్యాన్ని చూసి నిర్ఘాంత పోయాడు.

ఆగ్రహంతో ఊగిపోయాడు.

ఎంత నిగ్రహించుకోవాలనుకొన్నా కోపాన్ని నిగ్రహించుకోలేకపోతున్నాడు.

తండ్రి మోములో మారుతున్న రంగులకు మమత ఆశ్చర్యపోయినా ముందుకు వచ్చి 'డాడీ మమ్ము ఆశీర్వదించండి' అంటూ తన తోటమాలి కొడుకు రవితో బాటు మెళ్ళో పూలమాలలు వేసుకొని ముందుకు వచ్చింది.

"ఛీ.... అక్కడే ఆగు" దాదాపు అరచినంత పని చేసాడు.

మంచి మనసుతో తమను అర్థం చేసుకొని ఆశీర్వదిస్తాడనుకొన్న తండ్రి నిప్పులు గ్రక్కడంతో నివ్వెర పోయింది మమత. అలా తండ్రి తనను గానీ మరెవరినిగానీ కోప్పడడం చూచి ఎరుగదు. అది కలలోనైనా జరగని సంఘటన ఆమెకది అనూహ్యం.

డాక్టర్ ప్రభంజన్ తన స్టేటస్‌కు తగిన సంబంధాన్ని కూతురికోసం చూసే వుంచాడు. అబ్బాయి స్టేట్‌లో ప్రొఫెసర్ అతడికి కూడా అది ఊహించిన సంఘటనే అందుకే అంతగా చలించిపోయాడు.

"అమ్మను పోగొట్టుకున్న నన్ను ముద్దు మురిపాలతో పెంచి కోరినదే తడవుగా అన్ని సమకూర్చిన మీరు నేను కోరి ఆదర్శ వివాహం చేసుకుని ఇంటికి వస్తే కొంపలంటుకున్నట్టు కేకలు వేస్తారెం ?."

"నువ్వు కోరితే ఇప్పించడానికి ఇదేం విదేశీ కారా ? డైమండ్ నెక్లెసా ? నువ్వు వలచావని తోటమాలితో నన్ను వియ్యమంద మంటావా ? వాడి అంతస్తేమిటి మన అంతస్తేమిటి ఆ పూలమాలలు తెంచి ఇలారా ? వాడి ముఖాన

లక్ష రూపాయలు కొట్టి ఈ వ్యవహార మెక్కడా ప్రాకకుండా చేసి స్టేట్‌లో ఉన్న ప్రొఫెసర్‌తో నీ వివాహం జరిపిస్తా !"

"అవు డాడీ! ఇలాంటి దేదైనా జరుగుతుందనే నీకు చెప్పకయే ఆదర్శ వివాహం చేసుకొచ్చా. అమెరికా అల్లుడు నీకు పరిజోడు కానీ నాకు తోటమాలి అప్పన్న కొడుకు మనసున్న రవియె తోడూ నీడా అన్నీ.. త్రికరణ శుద్ధిగా అతడే నా భర్త. లక్షలాది అభిమానుల హృదయాలలో ఎంతో విశాల భావాల వాడిగా ముద్ర వేసుకొన్న నీవు ఇంత సంకుచిత మనస్కుడివా? పత్రికల్లో సమాధానాలిస్తూ ఎందరో గొప్పింటి అమ్మాయిలు అనుకోకుండా నేను మా ఎదురింటి పేదబ్బాయి ఆకర్షణలో పడ్డాను. అతడు నాకు శారీరకంగా ఎంతో తృప్తినిస్తున్నాడు. మా ఇంట్లో వాళ్ళ నెదిరించి అతడిని పెళ్ళాడాలనుకుంటున్న నాకు మీకు సలహా ఏమిటంటే— లైంగిక తృప్తి అనేది దైవికమని ధైర్యంగా నిరభ్యంతరంగా అతడిని పెళ్ళాడి సుఖించమని జవాబులిస్తున్న నువ్వే ఇలా....

అంతేకాదు కొందరు కన్యలు, వితంతువులు కోరికలను ఆపుకోలేక శారీరక తృష్ణ తీర్చుకోవాలనిపిస్తుందని రాస్తే – శారీరక వాంఛ తీర్చుకోవటంలో తప్పు లేదని అది శరీర ధర్మమని నీతులు చెప్పే నువ్వే కన్న కూతురు కోరికట్టుకుంటుంటే అష్టుతగులు తున్నావా?

మధ్యలో రౌద్రంతో అడ్డుకొని 'అవు నీ పథక ప్రసంగం పిల్ల కాకివి నీకేం తెలుసు'. డబ్బు, హోదాల విలువలు అవి లేనిదే సంఘంలో గుర్తింపు ఉండదు. జీవనం సాఫీగా గడవదు. నా మాట విని ఆ పూమాల తీసి ఇంట్లోకి రా! మిగతా కథ నేను చూసుకుంటా' అన్నాడు.

"నాన్నా! ఇన్నాళ్ళు నేను నీ అభిమానులలాగే నువ్వు సంఘ శ్రేయోభిలాషివని, గొప్ప వ్యక్తి వని, మేధావివనే భావించాను.

నీ గుట్టు బయట పెట్టి ప్రజలకు నీ పై గల ... తొలగిస్తా నీ పేరెత్తితేనే వాడు బెదిరించుకునేలా చేస్తా. నీ పాపపంకిలమైన డబ్బులో నాకు చిల్లి గవ్వ కూడా అక్కరలేదు. పద రవీ ఇంకా ఇక్కడ ఒక్క క్షణం కూడా ఉండడానికి వీల్లేదు." అని రవి చేతిని తన చేతుల్లోకి తీసుకుంది.

"ఒరే రాస్కెల్ నా ఉప్పుతిని నాకే ఉపద్రవం తలపెడతావురా ఉండు నీ అంతు తేలుస్తా" పళ్ళు పటపటా కొరుకుతూ ఫోన్ వైపు నడిచాడు.

"చూడండీ డాక్టరుగారూ అనవసరంగా అరచి బి.పి. తెచ్చుకోకండి. మీరు పోలీసులకు ఫోన్ చేసినా ఫలితం శూన్యం మీ అమ్మాయి పుట్టినరోజు మొన్నే. అంటే మొన్నటికే ఆమె మైనారిటీ తీరి 18 సంవత్సరాలు నిండాయి. ఇక ఆఖరున నా మాట కూడా ఆలకించండి. మీ అమ్మాయి బోయ్ ఫ్రెండ్సు వెంట తిరిగితే అదో కల్చర్. రాత్రులు ఇంటికి రాకుండా తనకు నచ్చిన పేదవారితోనైనా ధనవంతుడితో నైనా గడిపినా మీకేమభ్యంతరం లేదు. పైగా అది నవ నాగరీకం అని సరిపెట్టుకుంటావు. కానీ పెళ్ళి మాత్రం నీ హోదాకు తగిన వారిలోనే జరగాలంటావు. అయితే అది నీకు ఆదర్శం కావచ్చు. నా దృష్టిలో నీచాతి నీచం. నేను మీ అమ్మాయిని నీ డబ్బు చూసి ప్రేమించలేదు. నా శక్తితోనే నా భార్యను పోషించుకోగల సత్తా నాకుంది. మా స్వచ్ఛమైన ఆదర్శంతో నీ పాప సొమ్ము నాశించకుండా జీవిస్తాం నీకు నీ ఆదర్శానికి గుడ్‌బై -- వస్తాం. – అన్నట్టు మరిచాను మేం మళ్ళీ నీ గుమ్మమే తొక్కం. ఆవేశంతో అంటూ మమత భుజంపై చేయి వేసి నడిపించుకుంటూ కదిలాడు.

ఈ విషయం తెలుసుకున్న సకల డాక్టర్ల బృందం ఆనందంగా విందు చేసుకున్నారు.

ఈ షాక్ నుండీ తేరుకోలేక డాక్టర్ ప్రభంజన్ జీవితంలో తొలిసారిగా మందు నాశ్రయించాడు.

తోటమాలి అప్పన్న పూరింట్లో మమత రవి గాఢ పరిష్వంగంలో ఉన్నారు ●



# పావురాలు

## సరికొత్త సీరియల్ గురించి :

ఎన్నో కథల్లోనూ.... నవలల్లోనూ క్షుద్ర శక్తుల గురించి అనేకమంది రచయిత(త్రు)లు అనేక విధాలుగా రాయడం చదివాను. కానీ 'బ్లూ మూన్' లోని చిత్రమైన శైలి చాలా బాగుంది. సన్నివేశాలు చాలా బాగున్నాయి. సహజమైన భాష, సహజమైన 'కల్పన' ఉత్కంఠ భరితంగా ఉంది. కీపిట్ అప్.

— రాజేంద్ర ప్రసాద్
సినీమా ప్రొడ్యూసర్

దెయ్యాలు భూతాలు గురించి కట్టు కథలు కాకుండా 'ఆవాహన'ను అనుభూతిలోకి తెచ్చిన 'బ్లూమూన్' ప్రారంభం సూపర్బ్ నేటి యువతరానికి కావలసిన సీరియల్ అందిస్తున్న 'జ్యోతి' గెటప్ చాలా బాగుంది. ముఖ్యంగా ముఖ చిత్రం – జ్యోతి వార పత్రిక కోసం ఎదురు చూస్తున్నాం.

–కె.రమణీమణి
రాజమండ్రి.

చప్పగా, డల్‌గా ఉన్న సీరియల్స్ ప్రపంచంలో 'బ్లూమూన్' సీరియలే కాకుండా, పేరు గూడా ఎట్రాక్టివ్‌గా ఉంది. కృత్రిమత లేని భాష, హత్తుకునే దృశ్యాలు.... ఫెంటాస్టిక్.... రచయిత అందివ్వబోయే 'దెయ్యాల కథల' గురించి ఎదురు చూస్తున్నాం.

— వి.ఆనంద మోహన్
గుణదల, విజయవాడ

'బ్లూ ఫిలిమ్' రచయిత 'బ్లూ మూన్' ప్రారంభం చాలా చాలా బావుంది. సీరియల్‌కు 'జ్యోతి' ఇచ్చిన గెటప్ చాలా బావుంది. ఈ తరం పాఠకులకు ఏం కావాలో దాన్ని వినూత్నంగా అందిస్తున్న మారిన 'జ్యోతి'కి, జ్యోతి సంపాదకులకు మా అభినందనలు.

– వి.వారిజ, వి.నీరజ
ఏలూరు.

'బ్లూ మూన్' సీరియల్ ప్రారంభం చదివి 'షాక్' అయ్యాం. సెక్స్'ను భయంకరంగా, బీభత్సంగా వర్ణించాల్సిన సంఘటనలు ఉన్నా, ఏమాత్రం సంశయనం కోల్పోకుండా, అతి నిగ్రహంగా కథకు ఏ మాత్రం వర్ణించాలో ఆ మాత్రం వర్ణించి, భాష ద్వారా, భావం ద్వారా, శైలి ద్వారా, శిల్పం ద్వారా మమ్మల్ని ఆకట్టుకున్న మరో సెన్సేషనల్ రైటర్ శ్రీ దంతూరి పండరీనాథ్‌కు, ఆయనను పాఠకులకు అందించిన 'జ్యోతి' ఎడిటర్‌గారికి మా వందనాలు.

– డి.అనూరాధ, ఎమ్.ఆనందిని
డి.అరుణ.ఎమ్.కమల
సోల్జర్ పేట, విశాఖ.

